# మౌనార్థకం

చేతికందిన చెరకు పంట
కష్టించిన నాగలి మీదో
పుర్రెలనుండి జల్లిన ఎరువుల మీదో
ఆధారపడదు
ఫలితాన్నిక్కడ అదృష్టమంటారు

మరో పంట కోసం ఎదురు చూడాలో
పంచదార మిల్లుకు పంపాలో
లేదా బెల్లం వండాలో
తెలీక
ఏక్యూలో నిల్చున్నా
ఏదీ అందుబాటులోకి రాదు
దాన్నిక్కడ జీవితమంటారు

తప్పదు కదా!
ఏదో ఒకటి చేయాలి

అప్పుచేసి పంచదార కొనుక్కోవాలో
మిగుల్చుకున్న బెల్లం అమ్ముకోవాలో
చివరకు మిగిలిన పిప్పే తేల్చాలి

దాన్నిక్కడ ఏమంటారూ???